క్లుప్తంగా

కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా యాది రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా యాది రెడ్డి మండలంలోని జగత్‌పల్లి గ్రామానికి చెందిన పక్కీరు యాదిరెడ్డి నియమిస్తూ బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డిలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, తడక వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవ రెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మండల మహిళా అధ్యక్షురాలు నోముల మమత, నాయకులు కొట్టం కరుణాకర్‌రెడ్డి, తోట శ్రీనివాస్, కాసుల అంజయ్య, నోముల బస్వారెడ్డి, అనిరెడ్డి జగన్ రెడ్డి, చింతల శ్రీశైలం, మర్రి రాజిరెడ్డి, సుర్వి శ్రీనివాస్, బొబ్బల జితేందర్‌రెడ్డి, సామల రాజిరెడ్డి, ఇటమోని మహేశ్, మేకల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్


రమేష్

యాదగిరిగుట్ట: రేషన్ డీలర్ల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మొగిలిపాక రమేష్, గౌరవ అధ్యక్షుడిగా బొల్లపల్లి కృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారుడిగా దడిగే ఇస్తారి, ఉపాధ్యాక్షులుగా సీహెచ్ ప్రభాకర్, బాలు నాయక్, శివయ్య, ప్రధాన కార్యదర్శిగా నమిలే కవిత, లీగల్ అడ్వైజర్‌గా డి.వీరస్వామి, సహాయ కార్యదర్శిగా ఎండీ ఖలీల్, సహాయ కార్యదర్శిగా ప్రభాకర్, కోశాధికారిగా ఎం.కృష్ణయ్య, ఆర్గనైజర్ కార్యదర్శిగా ఎస్.అమల, కార్యవర్గ సభ్యులుగా గోవర్ధన్, స్వామి, రాజిరెడ్డి, జి.ప్రసాద్, ఇస్తారి, భాగ్యలక్ష్మీ, శ్రీనివాసులు ఎన్నికయ్యారు.

నూతన కమిటీ ఎన్నిక


భిక్షపతి

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలో బుధవారం రజక సంఘం మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జూలూరు గ్రామానికి చెందిన ఐతరాజు భిక్షపతి, గౌరవ అధ్యక్షుడిగా చేరాల ప్రకాశ్, గౌరవ సలహాదారుడిగా చింతల శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా గోరుకంటి రవీందర్, చేరాల లింగయ్య, ప్రధానకార్యదర్శిగా లింగాల మధు, సహాయకార్యదర్శిగా చింతల ఉపేందర్, కోశాధికారిగా లింగాల సురేశ్, సభ్యులుగా చేరాల నర్సింహ, పగడాల యాదగిరి, ఆమనగంటి బాలరాజు, సంగెం గణేశ్, యంజాల కృష్ణ, ఎర్రబోతు మహేశ్, కల్యారి పాండు, లింగాల శ్రీనివాస్, పెద్దిరెడ్డి వెంకటేశ్, చేరాల బుచ్చయ్య, గోరుకంటి దశరథను ఎన్నుకున్నారు.

బాధ్యతల స్వీకరణ


తేజమ్‌రెడ్డి, ఎస్‌ఐ

గుండాల : గుండాల మండల ఎస్‌ఐగా ఎం.తేజమ్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహించిన సైదులు హైదరాబాద్‌కు బదిలీ కాగా హైదరాబాద్ నుంచి తేజమ్‌రెడ్డి గుండాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తేజమ్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

మోటకొండూర్ ఎస్‌ఐగా అశోక్



దేశెట్టి అశోక్, ఎస్‌ఐ

మోటకొండూర్: మండల ఎస్‌ఐగా దేశెట్టి అశోక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన నాగుల ఉపేందర్ సీసీఎస్ ఎల్బీ నగర్‌కు బదిలీ అయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు ఆఫీసర్లు రాజేందర్, రాణి, కిరణ్, రాజు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

ఆలేరురూరల్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ డిమాండ్ చేశారు. మండలంలోని మంతపురి గ్రామంలో నిర్వహించిన ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కందు శంకర్, నర్సింగరావు, కందుల స్వామి మాదిగ, స్వామి, మధు, రాజు, సత్యం పాల్గొన్నారు.

పల్లెల్లో బెల్ట్‌షాపుల జోరు

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ దుకాణాలు
- మద్యానికి బానిసవుతున్న యువత
- పట్టించుకోని అధికారులు



చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండలంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. నియోజకవర్గంలో బెల్ట్ దుకాణాలు ఉండవని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ అమలు కావడం లేదు. గ్రామాల్లో బెల్టు దుకాణాలు ఉండొద్దని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేసిన ఎవరూ ఆ ఆదేశాలను పాటించడం లేదు. చౌటుప్పల్, సంస్థాన్ నారయణపురం మండలాల్లోని మద్యం దుకాణాల యజమానులు గ్రామాల్లోని బెల్ట్‌షాపులకు మద్యాన్ని విచ్చలవిడిగా సరాఫరా చేసి బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తుండడంతో గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. అయినా సంబంధిత అధికారులు నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై నామమాత్రపు కేసులు నమోదు చేసి మమ అనిపిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

పేరుకే కిరాణం.. లోపల మద్యం దుకాణం

మండలంలోని దండుమల్కాపురం, ధర్మాజీగూడెం, జైకేసారం, పంతంగి, ఆరెగూడెం, అంకిరెడ్డిగూడెం, ఎస్.లింగోటం గ్రామాల్లోని పరిశ్రమల ప్రాంతాల్లో పేరుకే కిరాణ దుకాణాలు నిర్వహిస్తూ లోపల మద్యం విక్రయిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఎక్కవగా వలస కార్మికులు ఉండడంతో వారికి కల్తీ మద్యం సైతం అమ్ముతున్నారని సమాచారం. బెల్టు దుకాణాల్లో 24 గంటలు మద్యం దొరుకుతుండడంతో గ్రామాల్లోని యువత మద్యానికి బానిసలవుతున్నా రు. మద్యం మత్తులో అఘాయిత్యాలకు పాల్పడుతూ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారు.

నామమాత్రపు తనిఖీలు..

గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారి సమాచారం ఉన్న సంబంధిత అధికారులు చూసిచూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పెట్రోలింగ్ వాహనంలో విధులు నిర్వహించే పోలీసులు బెల్ట్‌షాపుల నిర్వహకుల నుంచి ముడుపులు తీసుకుని నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇక ఆబ్కారీ శాఖ అధికారులు వైన్స్ షాపు యజమానులకు టార్గెట్ ఇస్తుడడంతో బెల్టుషాపుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. గల్లీకి ఒక బెల్టు దుకాణం ఉంటే మునుగోడు నియోజకవర్గం బెల్ట్‌షాపుల రహితంగా ఎలా తయారవుతుందని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని.. ఎమ్మెల్యే సైతం మరోసారి బెల్టు దుకాణాల నివారణపై దృషిసారించి పల్లెలో బెల్టు షాపులు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బెల్ట్‌షాపులను అరికట్టాలి



“బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఏర్పాటు చేస్తుండడంతో గ్రామాల్లో తాగుబోతులు తయారవుతున్నారు. మునుగోడును మద్యరహితంగా మారుస్తానని చెప్పిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట ఆచరణలో అమలు కావడం లేదు.ఎమ్మెల్యే గారి సంకల్పానికి మహిళ సంఘంగా మా మద్దతు ఉంటుంది.తక్షణమే గ్రామాల్లో బెల్ట్‌షాపులను అరికట్టాలని కోరుతున్నాం.

-అవ్వారు రామేశ్వరి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు

ఎవరూ పట్టించుకోవడం లేదు



“బెల్ట్‌షాపులతో యువత మద్యానికి బానిసలవుతున్నారు. విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న పట్టించుకోవడం లేదు. నామామాత్రంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. అధికారులు బెల్టు షాపులపై దృష్టి సారించి గ్రామాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో బెల్ట్‌షాపులు నిర్వహించకుండా అరికట్టాలని కోరుతున్నాం.

గంజి విజయ్‌కుమార్, అంకిరెడ్డిగూడెం.

పీడీ యాక్ట్ నమోదు చేస్తాం



“గ్రామాల్లో బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నాం. స్థానిక తహశీల్దార్ కు బైండోవర్ చేస్తూ జరిమానా విధిస్తున్నాం. పలుమార్లు కేసులు నమోదు చేసిన తీరు మారకపోతే పీడీ యాక్ట్ నమోదు చేసేలా చర్యలు తీసుకుంటాం.

- పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, ఏసీపీ

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి దామోదర్‌రెడ్డి



మాట్లాడుతున్న యానాల దామోదర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై వామపక్ష ప్రజాతంత్ర వాదుల తో కలిసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ బెటర్‌గా పని చేసింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బస్వాపురం, గంధమల్ల, బునాది గాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలన్నారు. ఎయిమ్స్ లో నేటికీ పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదన్నారు. సమావేశంలో నాయకులు ఎలగందుల అంజయ్య, ఉప్పల శాంతి కుమార్, మూల పోచయ్య, వడ్లకొండ భారతమ్మ, మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు గనబోయిన వెంకటేష్, పులిపలుపుల మల్లేశం పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

సీపీఐ జిల్లా కార్యవర్గాన్ని బుధవారం ప్రకటించారు. 17 మంది కార్యవర్గ సభ్యులుగా, 45 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా బోలగాని సత్యనారాయణ, చేడే చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా బండి జంగమ్మ, కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండీ ఇమ్రాన్, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, బచ్చనగోని గాలయ్య, కుసుమని హరిచంద్ర, అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, పెరబోయిన మహేందర్, లింగం, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

జాతీయ చేనేత దినోత్సవాన్ని జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న బస్వలింగం

భువనగిరి : యాదగిరిగుట్టలో ఆగస్టు 7న నిర్వహించనున్న జాతీయ చేనేత దినోత్సవాన్ని జయప్రదం చేయాలని బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వలింగం అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హ్యాండ్లూమ్ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత దినోత్సవానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి చేనేత కార్మికులతో పాటు నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో మాజీ చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ శివకుమార్, నాయకులు చిక్క కృష్ణ, రర్ప శ్రీనివాస్, ఎలే చంద్రశేఖర్, సత్యనారాయణ, రాంచందర్,పోశెట్టి పాండు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి


మాట్లాడుతున్న ప్రభాకర్

భువనగిరి : పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని తద్వారా ప్రశ్నించేత త్వం పెరుగుతుందని తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ఉన్నత పాఠశాల, మండలంలోని అనాజీపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తరగతి గదిలో విద్యార్థుల్లో భాష అభిరుచిని సాహిత్య, సాంస్కృతిక, మానవీల విలువలను పెంపొందించుకోవడానికి పుస్తకం పఠనం ఉపయోగపడుతుందన్నారు. ఎంతో మంది మహనీయులు పుస్తక పఠనం ద్వారనే విలువలను, నైపుణ్యాలను పెంపొందించుకున్నారన్నారు. తరగతి గది బోధన ఆకర్షణీయంగా మార్చాలన్నారు. సమావేశంలో ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నీలి నాలుక టీకాలు వేయించాలి


బీబీనగర్ : నీలి నాలుక టీకాపై అవగాహన కల్పిస్తున్న మోతిలాల్

బీబీనగర్: గొర్రెలు, మేకలకు నీలి నాలుక టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి మోతిలాల్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు నీలి నాలుక టీకాల వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వర్షాకాలం కావడంతో మూగ జీవాలకు వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు కాపరులు టీకా వేయించాలన్నారు. ఆయన వెంట మండల పశు వైద్యాధికారి ఉష, సిబ్బంది బుచ్చయ్య, నరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

రాజాపేట : పరిసరాలను పరిశుభ్రతతో వ్యాధులు దూరం చేయవచ్చని మండల పశువైద్యాధికారులు చంద్రారెడ్డి, గోపిరెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని బేగంపేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు నీలినాలుక జబ్బు వ్యాపించకుండా టీకాలను వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో గొర్రెలు మేకలు బురదలో నడవకుండా చూడాలని, కొట్టాలను పొడి వాతావరణంలో ఉండే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్, అటెండర్, రైతులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత


పుస్తకాలు అందజేస్తున్న శ్రీనివాస్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలోని కాళోజీ గ్రంథాలయానికి టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ ఎడిటర్ వడ్లపాటి శ్రీబాల సమకూర్చిన పుస్తకాలను 120పుస్తకాలను బుధవారం గ్రంథాలయం ఉద్యమకారుడు అనుముల శ్రీనివాస్ బుధవారం గ్రంథాలయం చైర్మన్ అందోజు నాగభూషణంకు అందజేశారు. కార్యక్రమంలో తండా కృష్ణంరాజు, భాస్కర్, లోడే యాదయ్య, గంగపురం సాయి,వెంకటాచారి, నర్సింహా చారి, మల్లికార్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

తుర్కపల్లి: బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ బూ త్ శక్తి కేంద్ర కార్యశాలలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు ఆకుల సైదులు,భానోత్ శత్రు నాయక్, నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల రమేష్, చాంద్‌పాషా, కందుకూరి చలమయ్య, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో ఇంద్రజాల ప్రదర్శన

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇంద్రజాల ప్రదర్శకుడు గద్దెపాటి రామకృష్ణ తన ప్రదర్శనలతో విద్యార్థులను అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓంకార్ నగర్‌లో లో-ఓల్టేజీ సమస్య


కాలనీకి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్

భువనగిరిటౌన్ : పట్టణంలోని 13వ వార్డు ఓంకార్ నగర్‌లో విద్యుత్ లో ఓల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లో ఓల్టేజీ కారణంగా ఇంట్లో విద్యుత్ వాడకం ఎక్కువైతే ఫ్యాన్లు, లైట్లు పని చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. సమస్యను ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రతిసారి కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు మధ్యలో నిలిచిపోయాయని అధికారులు బుకాయిస్తున్నారే కానీ సమస్యను పట్టించుకోవడం కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మోటార్లు వేసినప్పుడు మరింత సమస్య

కాలనీకి నాలుగు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తారు. తాగు నీటి విడుదల సమయంలో మోటర్లు వేస్తే ఇళ్లల్లో కరెంటు నిలిచిపోతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.మోటర్లు నడవక నీళ్లు స్టోర్ చేసుకునే అవకాశం లేక తాగు నీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీ వాసులు వాపోతున్నారు. విద్యుత్ బిల్లులు క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నారే తప్పా సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

త్వరలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తాం

కాలనీకి నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైంది. కాలనీలో చిన్న చిన్న గల్లీలు ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు స్థలం దొరకలేదు. స్థల పరిశీలన కోసమే ఇన్ని రోజులు పట్టింది తాతానగర్ రోడ్డులో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పూర్తి చేసి ఉన్నతాధికారులు పంపించాం. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు ప్రారంభిస్తాం.

- సాయికృష్ణ, విద్యుత్ పట్టణ ఏఈ

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు

- కలెక్టర్ హనుమంతరావు


మోత్కూరులోని అంగడిబజార్‌లో గర్భిణి ఇంటికి వెళ్లి ఆమెకు న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న కలెక్టర్

మోత్కూరు, గుండాల: ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యసేవలు అందుతాయని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం మోత్కూరులోని అంగడిబజార్‌లో గర్భిణి గంధం సమ్మక్కకు అమ్మకు భరోసా కిట్ అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు చేయించుకోవాలని, గర్భదారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని, మంచి ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అనంతరం అంగడిబజార్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉంటే స్వయం సహాయక మహిళా సంఘంలో రుణం తీసుకొని త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట డీఎంహెచ్‌ఓ మనోహర్, వైద్యురాలు అమరావతి, మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్, ఎంపీడీఓ బాలాజీ, తహసీల్దార్ జ్యోతి, డాక్టర్ హేమంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రికార్డులు, వైద్యసిబ్బంది హాజరు రిజిస్టర్, మందులను పరిశీలించారు. పీహెచ్‌సీలో సాధారణ కాన్పులు పెంచాలని వైద్యసిబ్బందికి సూచించారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి : అదనపు కలెక్టర్

భువనగిరి : సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని రాయగిరి గ్రామంలో అమ్మ భరోసా కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పోషకాహార కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో సుఖ ప్రసవాలు జరిగేలా వైద్యులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం

చౌటుప్పల్ : ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి, మండల వైద్యాధికారి చింతకింది కాటంరాజు అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో గర్భిణుల ఇళ్ల వద్దకు అధికారుల వెళ్లి వారి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. తరచుగా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో జరిగే సాధారణ ప్రసవాలు, ప్రసవాల ప్రాముఖ్యతను వివరించారు. పౌష్టికాహార కిట్లను అందజేశారు ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో సందీప్‌కుమార్, సీడీపీఓ వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సువర్ణ, శోభారాణి, చంద్రకళ, వైద్యులు సంపత్‌కుమార్, నరేష్, హెచ్‌ఈవో సత్యనారాయణ, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


భువనగిరి : గర్భిణికి పోషకాహార కిట్ అందజేస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు


చౌటుప్పల్‌లో గర్భిణికి పోషకాహార కిట్ అందజేస్తున్న అధికారులు, వైద్య సిబ్బంది

సమాధులు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : పట్టణంలోని తాతా నగర్‌లోని శ్మశానవాటికలోని సమాధులు కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని బహుజన శ్మశాన వాటికల పరిరక్షణ సమితి సభ్యులు పెంట నరసింహ, ఎనబోయిన ఆంజనేయులు, ఉడుత భాస్కర్, సాధు విజయ్ లు డిమాండ్ చేశారు. బుధవారం సమాధులను శ్మశాన వాటికలో కూల్చిన సమాధులను పరిశీలించారు. కార్యక్రమంలో బీసుకుంట్ల సత్యనారాయణ, బోయిన బాలయ్య, నరసింహ, మల్లేష్, శివశంకర్, భగత్, మంద అశోక్, సామల భాస్కర్, శివ, నాగేందర్, నాగరాజు పాల్గొన్నారు.

ఆగస్టు 2న స్పాట్ అడ్మిషన్లు

మోత్కూరు : మోత్కూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో ఆగస్టు 2న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని పాఠశాల ప్రత్యేక అధికారి సి.హెచ్.యాదమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 15 సీట్లు, 7వ తరగతిలో 5 సీట్లు, జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం, సీఈసీ గ్రూపులో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కోసం టీసీ, బోనఫైడ్, ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమో, 3 పాస్ ఫొటోలు తీసుకొని అడ్మిషన్ల కోసం దరఖాస్తుదారులు హాజరు కావాలని కోరారు.

గుంతలు పూడ్చివేత


గుంతల్లో డస్ట్‌పోయించి చదును చేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రామన్నపేట : మండలకేంద్రంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను బుధవారం కాంగ్రెస్ నాయకులు పూడ్చారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు రోడ్డుపై ఏర్పడిన గుంతలలో డస్ట్ పోయించి డోజర్‌తో చదును చేయించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, గోదాసు పృథ్వీరాజ్, ఎండీ అక్రం, ఎండీ నాజర్, కోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన రేషన్‌కార్డుల పంపిణీ

ఆలేరు: మున్సిపాలిటీ పరిధిలోని 6వార్డులో బుధవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లబ్ధిదారులకు వా ర్డు అధికారుల ద్వారా రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వార్డు ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

యాదగిరిగుట్ట రూరల్: నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో పలువురికి మంజూరైన నూతన రేషన్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షులు గోపి శ్రీనివాస్, శ్రీనివాస్, శిఖ అరవింద్, గౌడ అనిల్, కర్రె జహంగీర్, కర్రె సిద్దులు, ఒగ్గు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భయపెడుతున్న బడి

- శిథిలావస్థకు చేరిన ప్రాథమిక పాఠశాల భవనం
- ఇప్పటికే కూలిన మూడు తరగతి గదుల గోడలు
- ఎప్పుడు ఏం జరుగుతుందోనని తల్లిదండ్రుల్లో భయాందోళన


ప్రమాదకరంగా ఉన్న పాఠశాల తరగతి గది వెనుకభాగం


ఇటీవల కూలిన పాఠశాల తరగతి గది గోడ

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం కావడంతో భవనంపై మర్రి, రాగి చెట్లు పెరిగి గోడలు నెర్రలు బారాయి. టీవల కురిసిన వర్షాలకు భవనాల గోడలు తడిసి కూలిపోతుండడంతో మూడు తరగతి గదుల గోడలను ఇటీవల పాక్షికంగా కూల్చేశారు. మిగిలిన తరగతి గదులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఆ మిగిలిన గదుల్లోనే 1నుంచి 5 తరగతులకు చెందిన విద్యార్థులను కూర్చోబెట్టి తరగతులు నిర్వహిస్తున్నారు. భారీ వర్షాలు, ముసుర్లు కురిస్తే ఉన్న తరగతి గదులు సైతం కూలే పరిస్థితి ఉంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా ఇంజనీరింగ్ అధికారులు ఎస్టిమేషన్ వేయాలని ఆదేశించారు. దీంతో తరగతి గదులు, ప్రహారీ, మూత్రశాలల నిర్మాణానికి రూ.50 లక్షలతో వేసవిలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయినా నేటికీ నిధులు మంజూరు కాలేదు. ఇప్పటికై నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



దత్తప్పగూడెం ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి కూలుతున్నాయి. ఇప్పటికే మూడు గదుల గోడలు కూలిపోయాయి. మిగిలిన గదులు సైతం కూలే పరిస్థితులు ఉన్నాయి. శిథిల భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని కోరుతున్నాం.

- కంచర్ల యాదగిరిరెడ్డి, మాజీ సర్పంచ్, దత్తప్పగూడెం

ప్రమాదకర గోడలు తొలగించాం

పాఠశాల భవనంలో ప్రమాదకరంగా ఉన్న తరగతి గదుల గోడలు తొలగించాం. పాఠశాలకు రెండు భవనాలు, లైబ్రరీ , టాయిలెట్స్ అవసరం ఉన్నాయి. ఉన్నతాధికారులు, గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు చేయించి నూతన భవనం నిర్మించాలని కోరుతున్నాం.

- శ్రీవాణి, ప్రధానోపాధ్యాయురాలు, దత్తప్పగూడెం